www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 1 జనవరి 2026

5

చిత్తూరు

కాలగమనంలో..

కొంగొత్త లక్ష్యాలతో..

- నూతన సంవత్సరానికి స్వాగతం
- హక్కుల సాధనకు పోరాటాలే శరణ్యం

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్

కాలచక్రం ఆగకుండా తిరుగుతూనే ఉంది.. క్యాలెండర్ మారింది.. సంవత్సరం, నెల, తేదీ అన్నీ మారాయి.. కొత్త సంవత్సరంలోకి కొంగొత్త ఆశలతో అందరం నూతన సంవత్సరానికి స్వాగతం పలికాం.. ఏదిఏమైనా గతం కంటే భవిష్యత్ బాగుండాలని అందరం అనుకుంటాం.. ఖచ్చితంగా ఈ ఏడాది చేసే తీర్మానాలే ప్రతిఫలిస్తాయి.. యువత మంచి మార్పు కోరుతూ మంచి నడవడికతో, విలువలతో ముందుకెళ్లాల్సి ఉంది.. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై పోరాటాన్ని కొనసాగించాల్సి ఉంది. ముఖ్యంగా తిరుపతి లాంటి ఆధ్యాత్మిక క్షేత్రంలో హిందూత్వవాదుల ఆగడాలు మితిమీరాయి. కూటమి ప్రభుత్వం ముందుండి ఆగడాలకు అండగా నిలుస్తోంది. సమస్యలన్నీ పక్కన పెట్టి వేదాలు, ఉపనిషత్తుల్లో అన్నీ ఉన్నాయని, ఎక్కువమంది పిల్లల్ని కనాలనే తదితర సనాతన భావాలతో ముందుకెళ్లేలా అధినేతల ప్రసంగాలు ఈ దేశాన్ని ఎటు తీసుకుపోతున్నాయోనని భయం అభ్యుదయవాదులకు పట్టుకుంది. అయినా ప్రశ్నిస్తూనే ఉంటామన్నది వామపక్ష భావన. ఏమైతేనేం ఆగదు ఆగదు ఈ పోరాటం అని, సమస్యలున్నంత వరకూ పోరాటాలు ఉంటూనే ఉంటాయి. ముఖ్యంగా 2025 చివరి రోజు ప్రారంభమైన సిఐటియు అఖిల భారత మహాసభలు ఉద్యోగ కార్మికులకు 2026కు సంబంధించిన పోరాటాలపై దిశానిర్దేశం చేయనున్నాయి.

ఓ వైపు గంజాయితో యువత ఎంజాయ్ చేస్తూ, చదువు, నిరుద్యోగం, నిరుద్యోగ భృతి సమస్యలపై ఏమాత్రం ఆలోచించే పరిస్థితి కనిపించడం లేదు. సైబర్ నేరాలు పెరిగాయి. 'ఆంజిమేన్' కోసం యువత వెంపర్లాడే పరిస్థితి.. పెద్దమొత్తంలో ఎర్రచందనం స్మగ్లింగ్ జరుగుతూనే ఉంది. గంజాయి సరిహద్దులు దాటుతూ విద్యాలయాల తలుపులు తడుతోంది. రానున్న కాలంలో గంజాయి పెద్ద సమస్యగా మారే పరిస్థితులు సమీపంలోనే ఉన్నాయి. ఇంటి తలుపు తట్టి మరీ మద్యం బాటిళ్ల ఆర్డర్‌పై వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.

దీర్ఘకాలిక సమస్యలైన కార్మికులకు కనీస వేతనం పాలకులు పట్టడం లేదు. విలీనం పేరుతో మళ్లీ మూతవేయడానికి పాఠశాలల్లో విద్యార్థుల లెక్కలను మళ్లీ తీస్తున్నారు. ఓల్డ్ పెన్షన్ స్కీం (ఓపిఎస్) ఉద్యోగులకు అమలయ్యే పరిస్థితి లేదు. మరోవైపు బాలాజీ రైల్వే డివిజన్ కోసం జిల్లాలో ఉద్యమం ప్రారంభమయ్యింది. టిటిడిలో చిరుద్యోగులు దీర్ఘకాలికంగా రెగ్యులర్ చేస్తారనే ఉన్నారు. ఆస్పత్రుల్లో ఉండాల్సిన సిబ్బంది కంటే తక్కువగా ఉండటం వల్ల ఉన్నవారిపై భారంతో ఇబ్బందులు పడుతున్నారు. విద్య, వైద్యానికి లక్షలు, కోట్లు వెచ్చించాల్సిన పరిస్థితి. చివరకు పార్కుల్లో వాకింగ్‌కు డబ్బులు వసూలు చేసే రోజులు ప్రారంభమయ్యాయి. అంతా కమర్షియల్.. డబ్బులుంటేనే సేవ అనేలా వ్యవస్థలో 'సేవ' మృగ్యమయ్యింది.

మామిడి రైతులకు గిట్టుబాటు ధరను ప్రభుత్వం ప్రకటించినా, గుజ్జు ఫ్యాక్టరీల నుంచి ఇప్పటికీ 'సత్తా' ఉన్నతాధికారులకు లేఖలొచ్చాయి. దీంతో మామిడి చెట్లు మానులైనా, చివరకు కొట్టేసే పరిస్థితి కనిపిస్తోంది. వరి, వేరుశనగ, చిరుధాన్యాలకు గిట్టుబాటు ధర లేదు. భూములను కారుచౌకగా ఎపిఐఐసి సేకరిస్తూ కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తోంది.. ముఖ్యంగా టూరిజం ప్రాంతాలు 'కమర్షియల్' కానున్నాయి. వికసిత భారత్, విజన్ 2047 పేరుతో పిపిపి పద్ధతిలో ప్రజల ఆస్తిని 'కార్పొరేట్లకు' కట్టబెట్టేందుకు రానున్న సంవత్సరం వేదికయ్యే ప్రమాదం ఉంది. ఏదిఏమైనా కార్పొరేట్లు, ప్రజలకు మధ్య అంతరాలు రోజురోజుకూ పెరిగిపోతూ 'బతుకు' భారం అవుతుంది. అందుకే పోరాటాలే సమస్యల పరిష్కారానికి శరణ్యం.

శేషజీవితాన్ని ఆనందంగా గడపండి: ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: డిసెంబర్ నెలలో పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులకు బుధవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి, పోలీస్ అధికారులు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘకాలం క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, ఉద్యోగ వీరమణ పొందడం అభినందనీయమని అన్నారు. ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించారని అభినందించారు. పోలీసు డిపార్ట్మెంట్‌లో ప్రజాసేవకే మీ సమయం, శక్తి అన్ని వినియోగించినందుకు డిపార్ట్మెంట్ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఎటువంటి అవసరమైన సంప్రదించాలని, ఏ సమయంలో అయినా అందుబాటులో ఉండి తోడ్పాటును అందిస్తామని, ఉద్యోగ విరమణ పొందిన వారు వారి శేష జీవితాన్ని ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాక్షింస్తున్నట్లు పేర్కొన్నారు.

స్వచ్ఛ గ్రామాల కోసం

కలిసికట్టుగా పనిచేద్దాం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: స్వచ్ఛ గ్రామాలకోసం నాయకులు, అధికారులు, ప్రజలు కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన, స్వచ్ఛ గ్రామం ఆరోగ్యవంతమైన ఊరు కార్యక్రమంలో భాగంగా చిత్తూరు రూరల్ మండలం పరిధిలోని గ్రామ పంచాయతీలకు తొమ్మిది చెత్తసేకరణ ట్రైసైకిళ్లను, ఈ-ఆటోలను పంపిణీ చేశారు. నాలుగు గ్రామ స్వర్ణ సచివాలయాలకు నాలుగు ప్రింటర్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే స్వయంగా ఈ-ఆటోను నడిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ చిత్తూరు కోసం అందరం కృషి చేయాలన్నారు. గ్రామాల్లో సైతం ఇంటింటి చెత్తసేకరణ పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. 'మన గ్రామం మన బాధ్యత' ద్వారా గ్రామాలను అభివృద్ధి చేయడానికి ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, మేయర్ ఎస్.అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎఎస్.మనోహర్, నాయకులు చంద్రప్రకాష్, సురేంద్ర కుమార్, రఘు, మేషక్, శశికర్ బాబు, కె.రమేష్ నాయుడు, అనురాధ, మోహన్ రాజ్, జయచంద్ర నాయుడు, నీరజాక్షుల నాయుడు, శ్యామ్, జగదీశ్వర్ నాయుడు, దిలీప్ పాల్గొన్నారు.

కాణిపాకం దేవస్థానంకు ఐఎస్ఓ సర్టిఫికెట్

ప్రజాశక్తి- ఐరాల: శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంకు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ ఐఎస్ఓ సర్టిఫికెట్లను బుధవారం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, దేవస్థానం ఛైర్మన్ మణి నాయుడు, ఈవో పెంచల కిషోర్‌కి హెచ్‌వైఎం సంస్థ సీఈవో శివయ్య ఆలయంలోని ధ్వజస్తంభం వద్ద అందజేశారు. ఆలయంలో ఆలయ మేనేజ్మెంట్ సిస్టం, క్వాలిటీ, పరిశుభ్రత, ప్రసాదం తయారీ, అన్నదానం, పడితరం స్టోర్, నిర్వహణ తదితర వాటికి ఇవ్వడం జరిగిందన్నారు. గుడ్ క్వాలిటీ 3స్టార్ సర్టిఫికెట్లను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మొదటిసారిగా కాణిపాకం దేవస్థానం వారికి రావటం గర్వకారణం, నాణ్యత నిర్వహణ, ఆహార భద్రత నిర్వహణ మూడు సర్టిఫికెట్లను అందజేయడం జరిగిందన్నారు. ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరింటెండెంట్ కోదండపాణి, ట్రస్ట్‌బోర్డ్ సభ్యులు నాగరాజు నాయుడు, చల్ల కృష్ణవేణి పాల్గొన్నారు.

కుప్పం ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

శాంతిపురంలో పర్యటిస్తున్న కలెక్టర్, కడా పీడీ

ప్రజాశక్తి- శాంతిపురం: కుప్పం ప్రాంతాన్ని ఆధ్యాత్మిక, పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయుచున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం శాంతిపురం మండలం దండికుప్పం గ్రామపంచాయతీ దండికుప్పం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ సుమిత్‌కుమార్, కడా పీడీ వికాస్ మరమ్మత్, ఆర్డిఓ, శ్రీనివాసరాజు, డిఎస్‌పి పార్థసారథి, అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ శాంతిపురం, రామకుప్పం మండలాలలోని రైతులు కుప్పం నియోజకవర్గం ముందు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఏర్పోర్ట్‌కు భూములు ఇవ్వడానికి సానుకూలంగా ముందుకు వచ్చిన తగిన నష్టపరిహారంతో పాటు వారి గృహాలు భూములు పశుసంపద సంరక్షణ కొరకు ప్రత్యేక చర్యలు చేపట్టి అన్నివిధాల భూములు కోల్పోయిన రైతులకు సహాయ సహకారాలు అందిస్తామని ఇందుకోసం కావలసిన నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి అందజేసి తగిన పరిహారం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. కుప్పం ప్రాంతంలో ఎయిర్పోర్ట్ రావడం వల్ల పలమనేరు, వీకోట, మదనపల్లి ప్రాంతాల్లోని వ్యవసాయ ఉత్పత్తులు చెన్నై, కలకత్తా, బెంగళూరు, ముంబై లాంటి మహానగరాలకు ఎగుమతి చేసి ఈ ప్రాంతంలోని రైతులకు మంచి గిట్టుబాటు ధరతోపాటు వారికి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. ఎయిర్పోర్ట్‌కి భూమి ఇచ్చిన వారికి ఎటువంటి అన్యాయం కలగకుండా ప్రభుత్వం ద్వారా రావలసిన రాయితీలు అందజేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. 2013 ఎల్ఏఆర్ యాక్ట్, 2009 ఎల్ఏఆర్ యాక్టులకు లోబడి భూసేకరణ చేపడతామని తెలిపారు. ఇందులో రైతులకు ఎటువంటి అసౌకర్యం కలిగిన నేరుగా తనని సంప్రదించవచ్చు అని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు సుమారు 500 మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. 2027 నాటికి విమానాశ్రయానికి అందుబాటులో తేవడానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయుచున్నాయని తెలిపారు. ఈ విమానాశ్రయం వలన కుప్పం, చుట్టుపక్క ప్రాంతాలు ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని, బెంగళూరుకు సమీపంలో ఉండటం వల్ల పలు ప్రయోజనాలు కలగతాయని తెలిపారు. చిత్తూరు జిల్లాలో 20 లక్షల జనాభా ఉన్నదని, ఎస్సీ ప్రజలు నాలుగు లక్షల మంది, ఎస్టీ ప్రజలు 65000 మంది ఉన్నారని, వారిని ఆర్థిక అభివృద్ధి చేయడానికి, జడ్పీ నిధులు, కేంద్ర నిధులు, జిల్లా నిధులు ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.210 కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రణాళికలు అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు రూ.120 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని వివరించారు.

ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ

ఒక రోజు ముందుగా పింఛన్లు: కలెక్టర్
జిల్లాలో 2.67 లక్షల మందికి
రూ.115.17 కోట్లు పెన్షన్ల పంపిణీ


శాంతిపురంలో..

ప్రజాశక్తి- శాంతిపురం: జిలాల్లో జనవరి నెలకు సంబంధించి సామజిక పెన్లను 2,67,481మంది పెన్షన్‌దారులకు రూ.115.17 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురం మండలం, దండికుప్పం గ్రామంలో బుధవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కడా పీడీతో కలిసి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతీ నెలా ఏ సమయానికి పెన్షన్ తీసుకుంటున్నారా? అని లబ్ధిదారులను అడిగారు. సచివాలయ సిబ్బంది ప్రతీ నెల 1వ తేదీ ఉదయమే తమకు పెన్షన్ అందిస్తున్నారని, ఒకొక్కసారి ఒక రోజు ముందుగానే పెన్షన్ అందిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఈ నెల కూడా ఒకరోజు ముందుగానే బుధవారం తమకు పెన్షన్ అందిస్తున్నారని తమ ఆనందాన్ని తెలియజేసారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి పెన్షన్లను ఒక రోజు ముందుగానే డిసెంబర్, 31వ తేదీ ఉదయం 7 గంటల నుండి పెన్షన్‌దార్లకు అందిస్తున్నామన్నారు. 31వ తేదీనే నూరుశాతం పెన్షన్ అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. పెన్షన్‌ను తప్పనిసరిగా లబ్ధిదారుల ఇళ్ల వద్దే పంపిణీ చేయాలనీ, ఇంటి వద్ద పంపిణీ చేయకపోతే వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. 31వ తేదీన తీసుకోని వారికి జనవరి 2వ తేదీన అందించడం జరుగతుందన్నారు. పెన్షన్ల పంపిణీకి జిల్లా రెవెన్యూ, సచివాలయ సిబ్బంది ద్వారా అందించడం జరిగిందన్నారు.

చిత్తూరులో..

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరపాలక పరిధిలో 36వ వార్డులో పలువురు లబ్ధిదారులకు ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పంపిణీ చేశారు. రాష్ట్రప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారా అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్‌సిక్స్ హామీలను అమలు చేశామని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో ప్రతి కుటుంబం ఆనందంగా ఉందన్నారు. మేయర్ ఎస్.అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్.రాజసింహులు, మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజన్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు నరేష్, పచ్చయప్ప, గుణశేఖర్, సుబ్రి, రాజశేఖర్ నాయుడు పాల్గొన్నారు. అలాగే 37వ డివిజన్‌లో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు 37వ డివిజన్ ఇంచార్జ్ షణ్ముగం పంపిణీ చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ముందుగా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు.

కుప్పంలో..

కుప్పం: పెన్షన్ల పంపిణీలో ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లను అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పం మండలం ఉర్ల ఓబన పల్లె పంచాయతీ కూర్మాని పల్లె గ్రామంలో లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి టిడిపి శ్రేణులతో కలిసి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పెన్షన్లను అందజేశారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లతో పాటు సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షులు రాజగోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ వేడి, మార్కెట్ ఛైర్మన్ శరవణ పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండలం నెల్లిపట్ల పంచాయతీ పరిధిలోని అనారోగ్యంతో నడవలేని స్థితిలో ఉన్న మునెమ్మకు అగ్రికల్చర్ ఆఫీసర్ అనిత ఇంటికి వెళ్లి పెన్షన్ అందజేశారు.

తవణంపల్లి: తవణంపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్ధిదారులకు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పంపిణీ చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు


తవణంపల్లిలో..

అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, చిత్తూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి సునిల్ చౌదరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు భాస్కర్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి గాంధీ, తెలుగు యువత అధ్యక్షులు గోపి యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జులు మోహన్ నాయుడు, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

రొంపిచర్ల: పులిచెర్ల మండలం కల్లూరు పంచాయతీలో పుంగనూరు టిడిపి ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి నూతనంగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు అందించడంతోపాటు పాత పెన్షన్ దారులను కలిసి పెన్షన్ అందుతున్న విధానాన్ని గురించి ఆరా తీశారు. ప్రజలు సంతృప్తికరంగా పెన్షన్లు అందుతున్నాయని తెలిపారు.

వెదురు కుప్పం: మండలం పచ్చికాపల్లం పంచాయతీ ఎర్రగుంటపల్లెలో ఎన్టీఆర్ పెన్షన్లు బుధవారం వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పెన్షన్ ఇవ్వడం జరిగిందని పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శికె. చంగల్రాయ రెడ్డి తెలిపారు.

సోమల: ముందస్తు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యం నాయుడు, పిఏసిఎస్ ఛైర్మన్ శివ శంకర్, సీనియర్ టిడిపి నాయకులు పీఎం మల్లికార్జున రమేష్ నాయుడు, బాలకృష్ణ, సతీష్ పాల్గొన్నారు.

పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో దాదాపుగా 93.35శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి తెలిపారు. పింఛనుదారులకు బుధవారం ఉదయం 6 గంటల నుండి వారి ఇంటి వద్దకే సచివాలయ సిబ్బంది వెళ్ళి పింఛన్ అందజేసినట్లు తెలిపారు.

పాలసముద్రం: మండల అధ్యక్షుడు తాళ్లూరి శివనాయుడు మండల పరిధిలోని పెన్షన్ దారులకు ఒక్కరోజు ముందుగానే టిడిపి నాయకులు ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ చేశారు.

చిత్తూరులో..

జిల్లాకి ముగ్గురు 'ఆణిముత్యాలు'

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి): జిల్లాకి ముగ్గురు అధికారులు మంచి ఆణిముత్యాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని ప్రత్యేక సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులు బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఆఫీసర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ జెడి మురళీకృష్ణ, ఉద్యానవన శాఖ డీడీ మధుసూదన్ రెడ్డి, పూర్వపు జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రస్తుతం కార్వేటినగర డైట్ ప్రిన్సిపాల్ వరలక్ష్మి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ రెవెన్యూ అధికారి మోహన్ కుమార్, ఎస్ఎస్‌పిఓ వెంకటరమణ, కోపరేట్ అధికారి శ్రీలక్ష్మి, రిటైర్డ్ అవుతున్న కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిపాలన వ్యవస్థకు మూడు ముఖ్యమైన శాఖలు పునాదులని, విద్య, వ్యవసాయం, ఉద్యానవన శాఖ గ్రామాలకు పట్టుకొమ్మలని తెలిపారు. రైతులతో నిరంతరం సంబంధం ఉన్న శాఖలని పేర్కొన్నారు. డీఈవోగా వరలక్ష్మి విద్యాశాఖలో జూనియర్ అసిస్టెంట్ నుంచి జిల్లాస్థాయి అధికారికి ఎదగడం అభినందనీయమన్నారు. చిత్తూరు జిల్లాలో పుట్టి ఉన్నత స్థాయిగా ఎదిగి జిల్లాలో విద్యావ్యవస్థలో మంచి మార్పులు తీసుకొచ్చారని ఆమె సేవలను కొనియాడారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మురళీకృష్ణ పారదర్శకంగా విధులు నిర్వహించాడని కొనియాడారు. జిల్లా ఉద్యానవనశాఖ మధుసూదన్ రెడ్డి జిల్లాలో మామిడి పంట పండించిన రైతులకు పార్టీలు అతీతంగా, ప్రతి రైతు వివరాలు సేకరించి ప్రభుత్వం ధర నాలుగు రూపాయలు మామిడి పండించిన రైతులకు సబ్సిడీ రూపంలో మంచి టీములు ఏర్పాటు చేసి రైతుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేయడం జరిగిందని తెలిపారు. తన ఆలోచనలు సూచనలుపై ముగ్గురు అధికారులు చక్కగా పాటించి జిల్లాని ప్రగతి కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. వారి సూచనలను మిగిలిన అధికారులు స్వీకరించాలని పేర్కొన్నారు. ప్రశాంతవంతమైన జీవితం గడపాలని కుటుంబాలతో సంతోషం గడపాలని కలెక్టర్ కోరారు.

జిల్లాలో క్రైమ్ రేట్ తగ్గింది..

గత ఏడాదితో పోల్చితే 26 శాతం తగ్గుదల

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లాలో నమోదైన మొత్తం నేరాల్లో గణనీయమైన తగ్గుదల కనిపించింది. గత ఏడాదితో పోల్చితే 7,034 కేసుల నుంచి 5,216 కేసులకు చేరి సుమారు 26 శాతం తగ్గాయి. 2025 సంవత్సరంలో పోలీసు శాఖ కృషిని తెలియజేస్తూ జిల్లాలో కమ్యూనిటీ పోలీసింగ్‌ను పటిష్ఠ పరచి ప్రజల సహకారంతో శాంతి భద్రతలను స్థిరపరచడం జరిగింది. మహిళా పోలీసులతో తరచు అవగాహనా సదస్సులు నిర్వహించి మహిళలు, విద్యార్థినులను చట్టపరంగా చైతన్య పరచడం జరిగింది. అలాగే సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సులు, మహిళల భద్రతకు పెద్దపీట వేస్తూ జిల్లా పోలీసులు మహిళల భద్రత కోసం 6 శక్తి బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది. చిత్తూరు సబ్ డివిజన్‌కు 3, నగరి 1, కుప్పం 1, పలమనేరు 1 బృందాలను కేటాయించారు.

రోడ్డు ప్రమాదాలను నివారించి, ప్రజల ప్రాణాలను రక్షించాలనే ముఖ్య లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక రోడ్డు భద్రతా నియమాలపై ముఖ్యంగా హెల్మెట్ ధారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలో మైనర్ డ్రైవింగ్ చేసేవారిపై ఉక్కుపాదం మోపారు జిల్లా పోలీసులు. చిత్తూరు పట్టణంలో మైనర్లు నడుపుతున్న 100 వాహనాలను సీజ్ చేసి వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి రూ.1,03,500లు జరిమానా విధించడం జరిగింది. 2025లో రూ.2,04,20,000లు విలువైన 1021 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగింది. రూ.68,44,059లను రికవరీ చేసి సైబర్ ఫ్రాడ్ బాధితులకు అప్పగించడం జరిగింది.

మద్యం తాగి వాహనాలు నడిపిన 2772 మంది పట్టుబడగా వారికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున రూ.2.77 కోట్లు జరిమానా విధించడం జరిగింది. పోలీసు వ్యవస్థ ప్రజల ధన, మాన, ప్రాణాలను, శాంతి భద్రతలను, ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో ఎల్లవేళలా నిరంతరం శ్రమిస్తూ నేరాలను అరికట్టుటలో, నిరోధించడంలో తనదైన పంథాలో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందింది. ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టుటకు పోలీసు శాఖ వివిధ రకాలైన నివారణ చర్యలు తీసుకొని 2025లో 5 కేసులు నమోదు చేసి 12 మంది ఎర్రచందనం స్మగ్లర్లు, కూలీలు, మేస్త్రిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 1,523 కేజీల బరువు గల 57 ఎర్రచందనం దుంగలను, 6 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.

2022లో మైనర్ బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసిన సంఘటనలో ముద్దాయి దినేష్ (23)కి 28.3.2025వ తేదీన చిత్తూరు ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జి ఎన్.శాంతి జీవిత ఖైదు జైలు శిక్ష విధించారు. 4.7.25న 2020లో సోమల మండలం, చింతలవారిపల్లి గ్రామంలో రామకృష్ణ (47)10 సంవత్సరాల మైనర్ బాలికను రేప్ చేసిన కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష చిత్తూరు ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జి ఎన్.శంకర్ రావు విధించారు. 24.7.2021వ తేదీన కార్వేటినగరం మండలం, అన్నూరు గ్రామానికి చెందిన 17 సంవత్సరాల బాలికను లైంగిక వేధింపులకు గురిచేసి బెదిరించి రేప్ చేసిన కేసులో ముద్దాయి మేళం హరీష్, ఏ.హరికి ఆరేళ్ల జైలు శిక్షను చిత్తూరు స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఎం.శంకర్‌రావు విధిస్తూ తీర్పు వెలువరించారు.

డయల్ 112కు వచ్చిన కాల్స్‌ను అంగీకరించి, ఘటనా స్థలానికి చేరుకోవడానికి చిత్తూరు జిల్లా పోలీసు శాఖ సమర్థంగా పని చేస్తోంది. అర్బన్ ప్రాంతాలలో, పరిస్థితులను అనుసరించి, సుమారు 5 నుండి 8 నిమిషాలలో పోలీసు బృందం సంఘటన స్థలానికి చేరుకుంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో, దూరం, రహదారి పరిస్థితులపై ఆధారపడి 15 నుండి 17 నిమిషాలో చేరుకున్నారు. ఈ సమయ సరిహద్దులు, అత్యవసర సమయంలో వేగంగా స్పందించడానికి చిత్తూరు పోలీసులు ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. 2025 ఈ ఏడాది ఏర్పాటు చేసిన మొత్తం సీసీటీవీ కెమెరాలు 2,406, సీసీటీవీ కెమెరాల ద్వారా గుర్తించిన కేసులు 152, (బాడిలీ ఆఫెన్సులు 3, ప్రాపర్టీ ఆఫెన్సులు 60, రోడ్ యాక్సిడెంట్లు 20, ఇతర కేసులు 39) ఉన్నాయి.

FORM NO. 14
(See Regulation 33(2))
By Regd. A/D. Dasti failing which by Publication

OFFICE OF THE RECOVERY OFFICER - I / II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD-500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/1186/2018 **15-12-2025**

Union Bank of India (E-Corporation Bank)
Versus
Pongupala Siva Prasad and Others

To
(CD 1) Sri. Pongupala Siva Prasad S/o Rajendraiah, R/o Peturu Village, H/o.Pedda Upparapalli Post, Somala Mandal, Chittoor Dist.
(CD 2) Smt. Varadhareddy Jayabharathi, W/o Late V. Venkata Prasad, R/o Opposite Telephone Exchange Office, Pedda Upparapalle, Somala Mandal, Chittoor Dist., A.P. - 517257
(CD 3) Mr. Varadhareddy Manoj, S/o Late V. Venkata Prasad, R/o Oppposite Telephonic Exchange Office, Pedda Upparapalle, Somala Mandal, Chittoor Dist., A.P. -517257.
(CD 4) Mrs.Varadhareddy Ramya D/o Late V. Venkata Prasad, R/o Oppposite Telephonic Exchange Office, Pedda Upparapalle, Somala Mandal, Chittoor Dist., A.P.-517257

1) This is to notify that as per the Recovery Certificate issued in Pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)** in **OA/2160/2017** an Amount of **Rs 21,28,024.00 (Rupees Twenty One Lakhs Twenty Eight Thousands Twenty Four Only)** along with Pendentellite and future interest © **12.25%** w.e.f. **01-10-2018** till Realization and costs of Rs 0 (Only) has become due against you (Jointly and severally/Fully/Limited).
2) You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the **Recovery of Debts Due to the Banks and Financial Institutions Act**, 1993 and Rules there under.
3) You are hereby ordered to declare on an affidavit the Particulars of yours assets or before the Next date of Hearing.
4) You are hereby ordered to appear before the undersigned on **19-01-2026 at 10:30 a.m.** for further Proceedings
5) In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date:**15-12-2025**.
Recovery Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)

జాతీయ షూటింగ్ బాల్ పోటీలకు

ద్రావిడ వర్సిటీ విద్యార్థిని ఎంపిక

నాగమ్మని అభినందిసుతన్న ఉపకులపతి దొరస్వామి

ప్రజాశక్తి- గుడుపల్లి: ద్రావిడ విద్యాలయంలో బీఏ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎల్.నాగమ్మ జాతీయ షూటింగ్ బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున పాల్గొనేందుకు ఎంపికైంది. ఈ పోటీలు 2026 జనవరి 6వ తేదీ నుండి 11వ తేదీ వరకు మహారాష్ట్ర రాష్ట్రం సోలాపూర్‌లో జరుగనున్నాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఎం.దొరస్వామి విద్యార్థిని నాగమ్మను అభినందించారు. యూనివర్సిటీ నుండి జాతీయ పోటీలకు ఎంపికవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జాతీయ పోటీల్లో గెలుపొంది రాష్ట్రానికి యూనివర్సిటీకి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కులసచివులు ఆచార్య వి.కిరణ్ కుమార్, వర్సిటీ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.హరికృష్ణ, జిల్లా షూటింగ్ బాల్ సెక్రటరీ పిటి వేణుగోపాల్, వర్సిటీ ఫిజికల్ ట్రైనింగ్ ఇన్స్ట్రక్టర్ టి.నవీన్ కుమార్ పాల్గొన్నారు.

షటిల్ బ్యాడ్మింటన్‌కు జేఎన్టీయూ జట్టు

ప్రజాశక్తి-కుప్పం: జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ అనంతపురం జట్లు కుప్పం ఇంజనీరింగ్ కళాశాల నుండి ఆల్ ఇండియా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో పాల్గొనడానికి బయలుదేరాయి. పురుషులు, మహిళల విభాగాలలో విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. జనవరి 3 నుంచి విజయవాడలో ముఖ్య యూనివర్సిటీలో పురుషుల జట్టు పాల్గొంటుంది. అదేవిధంగా జనవరి 6 నుంచి రాజమండ్రిలో జీఎస్ఎల్ మెడికల్ కళాశాలలో మహిళల జట్టు పాల్గొంటుంది. కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో జేఎన్టీయూ తరపున పాల్గొనే జట్ల ఎంపికతో పాటు వారికి శిక్షణ అందజేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బీసీ నాగరాజు, వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్, ప్రిన్సిపాల్, డాక్టర్ సుధాకర్ బాబు, వైస్–ప్రిన్సిపాల్ డాక్టర్ బాస్కరన్, ఫిజికల్ డైరెక్టర్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి- చౌడేపల్లి: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సంఘం (యుటిఎఫ్) చౌడేపల్లి శాఖ తరపున మండలంలోని 9 ఉన్నత పాఠశాలల్లో 400మంది విద్యార్థులకు 10వ తరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ప్రతి విద్యాసంవత్సరం యుటిఎఫ్ నాయకులు నిష్ణాతులపైన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో తయారుచేసే 10వ తరగతి మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని యుటిఎఫ్ మండలాధ్యక్షులు ఇ.సహదేవయ్య తెలిపారు. ఈ మెటీరియల్ ద్వారా విద్యార్థులు మంచి ఫలితాలను సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈవిద్యా సంవత్సరంలో 600 మార్కులకు గాను 595 మార్కులు సాధించిన విద్యార్థికి రూ 1,01,116లు ప్రోత్సాహక బహుమతిగా అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సి.జగన్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.లోకనాథ్ రెడ్డి, కోశాధికారి డి.రమేష్, కె.శంకరయ్య, సి.సూర్య ప్రకాష్, ఎం.ఈశ్వరయ్య పాల్గొన్నారు.

సోమసుందర్ రెడ్డి సేవలు ఎనలేనివి

ఉద్యోవిరమణ సభలో పలువురి అభినందన

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు బీసీ బాలుర సంక్షేమ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన సోమసుందర్ రెడ్డి సేవలు అత్యంత అభినందనీయమని పలువురు అన్నారు. స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉద్యోగవిరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సోమసుందర్ రెడ్డి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన కాలంలో 13 సార్లు ఉత్తమ అధికారిగా ఎంపిక కావడం ఆయన విధుల పట్ల చూపిన చూపిన చిత్తశుద్ధి, క్రమశిక్షణ, అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. హాస్టల్‌లో పిల్లల పట్ల ఆయన చూపిన ప్రేమాభిమానాలు, క్రమశిక్షణ ఫలితంగా ఎంతో మంది విద్యార్థులు నేడు ఉత్తమ స్థానాల్లో స్థిరపడటం ఆయన సమర్థవంతమైన పనితీరును ప్రతిబింబిస్తుందని అన్నారు. రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి కేఎన్.నాగిరెడ్డి, రిటైర్డ్ డివైఈవో వాసుదేవ నాయుడు, టిడిపి నాయకుడు అమర్నాథరెడ్డి, సోమచంద్రారెడ్డి, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో సర్వేయర్‌కు గాయాలు

ప్రజాశక్తి - రొంపిచర్ల: మండలంలోని పెద్దగొట్టిగల్లు శివాలయం సమీపంలో గానుగ చింత గ్రామ సచివాలయ సర్వేయర్ మహమ్మద్ సుల్తాన్ గని (28) బుధవారం పెద్ద గొట్టిగల్లు గ్రామంలో పెన్షన్లు ఇచ్చేందుకు ఉదయం ఏడు గంటలకు పీలేరు నుంచి రొంపిచర్లకు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా తీవ్రమైన పొగ మంచు కారణంగా దారి కనపడక రోడ్డు డివైడర్ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలు అయ్యాయి. విఆర్ఎలు లక్ష్మణ, ఇర్ఫాన్ అలీ ఇచ్చిన సమాచారం మేరకు చికిత్స కోసం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. విషయం తెలుసుకున్న రొంపిచర్ల తహసీల్దారు కిరణ్ కుమార్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి గాయపడిన సర్వేయర్‌ను పరామర్శించారు. మెరుగైన చికిత్స కోసం తన సొంత నిధులు రూ.10వేలు అందజేశారు.

2 నుంచి పాసు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి- విజయపురం (నగరి): నూతన పట్టాదారు పాసు పుస్తకాలను జనవరి 2వ తేదీ నుంచి పంపిణీ చేస్తున్నట్లు తహశీల్దార్ రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2వ తేదీన ఓజీ కుప్పం, దామరపాకం గ్రామాల్లోను, 3వ తేదీన బుగ్గ అగ్రహారం తెరణి గ్రామాల్లోను, 5వ తేదీన నెత్తం కండ్రిగ, మేళపట్టు గ్రామాల్లోను పాసుపుస్తకాల పంపిణీ జరుగుతుందన్నారు.

ప్రతి ఉద్యోగికీ ఉద్యోగ విరమణ తప్పనిసరి

ప్రజాశక్తి -కుప్పం: ప్రతి ఉద్యోగికి ఉద్యోవిరమణ తప్పనిసరి అయినా ఉద్యోగ విరమణ పొందిన తర్వాత కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని కుప్పంకు చెందిన ప్రముఖ వైద్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పేర్కొన్నారు. కుప్పం ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ డిపో అధ్యక్షులు మునుస్వామి మంగళవారం ఉద్యోగ విరమణ పొందారు. దీంతో ఆర్టీసీ ఉద్యోగులతో పాటు ఎన్ఎంయు యూనియన్ సభ్యులు మునుస్వామిని ఘనంగా సత్కరించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి మునస్వామి ఎన్ఎంయు ద్వారా ఎంతగానో కృషి చేశారని ఎన్ఎంయు సభ్యులు ఆయన సేవలను అభినందించారు. ఆర్టీసీ డిఎం టీకే.స్వామి, డాక్టర్ ప్రశాంత్, నాయకులు బలరాం, జైపాల్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి ఘన సన్మానం

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం పంచాయతీ నక్కలాంపల్లి గ్రామంలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న దశరథరెడ్డి బుధవారం ఉద్యోగ విరణమ పొందారు. ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన అందించిన సేవలను కొనియడారు. అనంతరం గ్రామస్తులకు అన్నదానం, విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో చిన్న పోటుచేను గ్రామం టీచర్ బాలాజీ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి- కార్వేటినగరం: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన టిడిపి సీనియర్ నాయకుడు రాజగోపాల్ నాయుడికి ఎమ్మెల్యే సోదరుడు, మండల ప్రధానకార్యదర్శి వి.రాజా ఆర్థిక సహాయం అందించిన సేవా భావాన్ని చాటుకున్నారు. బుధవారం రాజగోపాల్ నాయుడుని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. టిడిపి నాయకులు తంబయ్య, మండల ఉపాధ్యక్షులు హేమంత్‌రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు సోమశేఖర్, మాజీ ఎంపీటీసీ మాదాసి మోహన్, తంగవేలు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై వేణుగోపాలస్వామి

ప్రజాశక్తి- చౌడేపల్లి: మండల కేంద్రమైన చౌడేపల్లిలో ముక్కోటి ఏకాదశి తరువాత ద్వాదశి దినాన గరుడ వాహనంపై శ్రీ వేణుగోపాలస్వామి ఊరేగింపు కన్నుల విందుగా జరిగింది. ఊరేగింపు ఎదుట చెక్కభజనలు, కోలాటలు వివిధ గ్రామీణ నృత్యాలు భక్తులను అలరించాయి. పట్టణంలోని అన్ని విధుల గుండా స్వామివారిని ఊరేగించారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

అన్నదానం దాతకు సత్కారం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని కడపనత్తం పంచాయతీ కేంద్రంలో వెలసిన శ్రీపద్మావతి అలుమేలు మంగ సమేత శ్రీనలగుంద్రాయి స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ మూడు రోజుల పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన దాతగా బైరెడ్డిపల్లి మండల ఎంపీపీ మొగసాల రెడ్డప్పని ఆలయ కమిటీ సభ్యులు పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఎంపీపీ మొగసాల రెడ్డప్ప మాట్లాడుతూ భవిష్యత్తులో ఆలయాభివృద్ధికి సహాయ సహకారాలను అందిస్తానని పేర్కొన్నారు. వైసిపి నాయకులు జైకుమార్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి- విజయపురం (నగరి): ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంఘం వారు నూతనంగా సిద్ధం చేసిన 2026 సంవత్సరపు క్యాలండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు, దేశమ్మ దేవాలయ కమిటీ సభ్యులు లాయర్ సోమసుందరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై క్యాలెండర్లను ఆవిష్కరించి సభ్యులకు అందజేశారు. మండల గౌరవ అధ్యక్షులు సుందరం, అధ్యక్షులు పలనివేల్, ఉపాధ్యక్షులు వాసు, కార్యదర్శి వైద్యనాథన్, ఉపకార్యదర్శి జయప్రభు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరి : సిఐ

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు పరిరక్షణ సమితి సంస్థ అధ్యక్షుడు నరసింహులు, కార్యదర్శి నారాయణల ఆధ్వర్యంలో పట్టణంలో ఎన్జీఓ హోమ నుండి హెల్మెట్ వాడకం తప్పనిసరి అంటూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని పలమనేరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.మోహన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. సీఐ మోహన్ రెడ్డి మాట్లాడుతూ 1వ తేదీ నుంచి ప్రతి ద్విచక్ర వాహన చోదకుడు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని స్పష్టం చేశారు. హెల్మెట్ ధారణ వాహనదారుల ప్రాణభద్రతకు అత్యంత అవసరమని తెలిపారు. ఏపీఎన్జీవో సంఘం అధ్యక్షుడు ఆనందబాబు, సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కుప్పంకు 2026 మరపురాని సంవత్సరం

ప్రజాశక్తి -కుప్పం

కుప్పంకు 2026 మరుపురాని సంవత్సరంగా మిగిలిపోతుందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పం ప్రజల దశాబ్దాల కల అయినటువంటి హంద్రీ నీవాను పూర్తిచేసి సీఎం చంద్రబాబు కృష్ణా జలాలను కుప్పంకు తీసుకువచ్చారని దీన్ని కుప్పం ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని ఆయన పేర్కొన్నారు. కృష్ణా జలాలతో కుప్పం ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఇప్పటికే వందకు పైగా చెరువులకు కృష్ణా జలాలను మళ్లించినట్లు తెలిపారు. 2025లో కుప్పం అభివృద్ధికి సీఎం ఎన్నో కార్యక్రమాలను ప్రారంభించారని, నూతన సంవత్సరంలో కుప్పం నియోజకవర్గ ప్రజలు సీఎం చంద్రబాబు సాధ్యంలో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ, ప్రజలకు, కూటమి శ్రేణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కుప్పం అభివృద్ధిలో ప్రజలతోపాటు మీడియా కూడా భాగస్వాములు కావాలన్నారు.

పుంగనూరు మున్సిపాలిటీ అన్నమయ్య జిల్లాకి మార్పు

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరు మున్సిపాలిటీ ప్రవేశ ద్వారం చిత్తూరు జిల్లా నుండి అన్నమయ్య జిల్లాగా మార్పు చేస్తూ బోర్డును ఏర్పాటు చేశారు. బుధవారం అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్ నిశాంత్ కుమార్ బాధ్యతలు తీసుకున్న తర్వాత పుంగనూరు మున్సిపాలిటీకి మొట్టమొదటిగా రావడంతో మున్సిపల్ సిబ్బంది పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు. మున్సిపల్ చైర్మన్ ఎస్.అలీమ్ బాషా నామకరణ బోర్డును ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించి అధికారులతో తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్య సమస్యలు, సిబ్బంది ఖాళీల వివరాలు, సమస్యల గురించి ఆరా తీసి అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. పుంగనూరులోని తూర్పు మొగసాలలోని టిటిడి కళ్యాణమండపం రోడ్డులో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇంటి వద్దనే పెన్షన్ అందుతుందా, ఏ రోజు పింఛను అందుతోందని అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ మధుసూదన్ రెడ్డి, తహసీల్దార్ రాము, ఎంపీడీవో అప్పాజీ, మేనేజర్, రెడ్డిశ్వరి, డిఈ మహేష్, ఏఈ రూపేష్, మున్సిపల్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

ఆప్కాస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి: సిఐటియు

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరులోని అగ్రికల్చర్ ఫామ్‌లో పనిచేస్తున్న ఆప్కాస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు డిమాండ్ చేశారు. బుధవారం థామస్ ఉద్యోగ విరమణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా థామస్ వ్యవసాయ పంటలతో పాటు అనేక రకాల సేవలు అందించారని కొనియాడారు. సంవత్సరాల కొద్ది పని చేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం అన్ని రకాల కార్మికులకు రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు చేసిన ఆప్కాస్‌లో వున్న కార్మికులకు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వీరికి కూడా 62 సంవత్సరాలు చేయాలని డిమాండ్ చేశారు. సంవత్సరాల కొద్ది పనిచేస్తున్న ఉద్యోగ భద్రత లేకపోవడం దారుణమన్నారు. అనేక రకాల ఇబ్బంది ఎదుర్కొంటూ ఎందుకు పనిచేసేందుకు ప్రధానమైన కారణం ప్రభుత్వ రంగసంస్థ కాబట్టి ఎప్పటికైనా ఉద్యోగ భద్రత ఉంటుందని ఆశతో పనిచేస్తున్న ఆశ నెరవేరడం లేదని తెలిపారు. ఆప్కాస్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం సిఐటియు నిరంతర అండగా ఉంటుందని తెలిపారు. సంఘం నాయకులు రవి, మునిరాజా మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారి ఆప్కాస్ కార్మికుల ఉద్యోగ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షుడు చినబాబు మాట్లాడుతూ సిఐటియు కార్మికులకు అండగా నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా అందరూ ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని తెలిపారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన థామస్‌ను ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న వాడ గంగరాజు

పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

యాదమరిలో..

పుంగనూరులో

ప్రజాశక్తి- యాదమరి: యాదమరి మండలంలోని కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్‌లో పిఆర్‌టియు హైస్కూల్ విభాగం మహిళ కార్యదర్శి కె.ఆషా, సిపిఎస్ కన్వీనర్ కె.భారతి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ఎపి.లలిత క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ప్రత్యేకంగా మహిళ సమస్యల పరిష్కారం కోసం పిఆర్‌టియు ఎపుడు ముందుంటుందని రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కనకాచారి అన్నారు. కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, మధుసూధన్ చిన్నదొరై, మహేష్, రాజా, సుధాకర్, అరుణ, ఎం.భారతి, మంజులత పాల్గొన్నారు. అలాగే పిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎఎం.గిరిప్రసాద్ ఆధ్వర్యంలో డీఈవో కె.రాజేంద్ర ప్రసాద్ క్యాలెండర్, డెయిరీ స్టికర్‌ను ఆవిష్కరించారు. జిల్లా గౌరవాధ్యక్షులు వి.ప్రకాష్ రెడ్డి, అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కన్నన్, విజయ భాస్కరరెడ్డి, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కనకాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేంద్ర, రాష్ట్ర కౌన్సిలర్స్ సుదర్శన్ పాల్గొన్నారు.

పుంగనూరు: ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలని పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జీవీ రమణ కోరారు. పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో ఉన్న జిల్లా పరిషత్ బాలికొన్నతో పాఠశాలలో బుధవారం పి.ఆర్.టి.యు సంఘ గోడపత్రిక, క్యాలెండర్ను ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు రుద్రాణి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, జీవలత, గాయత్రి, రామకృష్ణ నాయక్, చాముండేశ్వరి, ముత్యాలమ్మ, అనిత, హబీబా, రాజేశ్వరి, సుగుణ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలి: ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- రామకుప్పం

సమాజంలో ప్రశాంతమైన జీవితాలు కొనసాగాలంటే విద్యార్థులు బాల్యం నుంచే క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదగాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బల్ల జడ్పీ హైస్కూల్ లో “విలువల బడి” కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యతో పాటు, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థికి, పౌరులకు ఉండాలన్నారు. పాఠశాలలో ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు విలువల బడి ఉంటుందన్నారు. దీంతో తల్లితండ్రులు సహకరించి తమ పిల్లలను సమాజంలో మంచి ఉన్నతస్థాయికి తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం పాఠశాలలోని ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నేతలు మునస్వామి నారాయణాచారి, టిడిపి అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనందరెడ్డి, కామరాజు నాయక్, రామ్మూర్తి, గుర్రప్ప, నాగభూషణం, జయశంకర్, విశ్వనాధ్, రఫీ, ఆదిల్ పాల్గొన్నారు.

వింత చదరాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: తుమ్మింద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత అవధాని హసనాపురం అరుణ శివప్రసాద్ శిష్య బృందం ప్రసన్న కుమార్, పవిత్ర, రోహిణి బాల అవధాని చాముండిలు నాలుగు అడ్డు వరుసలు, నాలుగు నిలువు వరుసలు గల గడులలో ఎటుకూడిన 2026 వచ్చే విధంగా వింత చదరాలను పూరించారు. ఈ చదరంలో 24 రకాలుగా కూడికలు చేయగా నూతన సంవత్సరం 2026 వచ్చును. అదేవిధంగా ఒక పేజీలో నూతన సంవత్సర క్యాలెండర్ను రూపొందించారు. ప్రధానోపాధ్యాయురాలు సుజాత, సంజీవి, అమర్నాథ్, కళ్ళప్ప, వసంత లక్ష్మి, లలిత, విద్యార్థులను అభినందించారు.

టిడిపి తెలుగు యువత అధ్యక్ష కార్యదర్శులుగా

మోహన్ నాయుడు, హరికృష్ణ

ప్రజాశక్తి- పలమనేర్ రూరల్ (గంగవరం): టిడిపి తెలుగు యువత మండల అధ్యక్షులుగా మోహన్ నాయుడు, కార్యదర్శిగా హరికృష్ణను నియమిస్తూ అధిష్టానం నుంచి ఆదేశాలు అందినట్లు వారు తెలిపారు. పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి ఆదేశానుసారం వీరిని నియామకం జరిగిందని ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ అధిష్టానం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పార్టీకి అంకితభావంతో పనిచేసి మంచి పేరు తీసుకువస్తామని తెలిపారు.

చిల్డ్రన్ హోమ్‌కు చేరిన తప్పిపోయిన పిల్లలు

ప్రజాశక్తి- యాదమరి: యాదమరి మండల పరిధిలోని పుల్లయ్యగారిపల్లి దగ్గర గల హోప్ చిల్డ్రన్స్ హోమ్‌లోని శక్తి వేలు, చిన్నరాజు అనే పిల్లలిద్దరూ 28వ తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటల నుండి కనిపించలేదని, దీంతో హాస్టల్ సిబ్బంది, చుట్టుపక్కల వెతికి దొరక్కపోడంతో చిల్డ్రన్స్ హెూమ్ ఇన్చార్జి గాడ్లిన్ పోలీసుస్టేషలో మిస్సింగ్ కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. పోలీస్ స్టేషన్‌లో బాయ్స్ మిస్సింగ్ కేసుగా నమోదు చేసి పోలీసులు దర్యాప్తును మొదలుపెట్టారు. శక్తివేలు, చిన్నరాజు ఇద్దరు వారి బంధువుల ఇంటిదగ్గర షోలింగర్‌లో ఉన్నారని సమాచారం మేరకు బుధవారం వారిని వెతికి తీసుకురావడం జరిగిందని యాదమరి ఎస్సై ఈశ్వరయ్య తెలిపారు. తప్పిపోయిన పిల్లలను ఎస్సై చిల్డ్రన్ హెూమ్ వార్డెన్‌కు అప్పగించారు.

క్రైం న్యూస్

దుప్పి మాంసం కలిగిన వ్యక్తి అరెస్టు

అరెస్టు చేసిన వ్యక్తిని చూపుతున్న అటవీశాఖ అధికారులు

ప్రజాశక్తి- కార్వేటినగరం: దుప్పి మాంసం కలిగిన వ్యక్తిని అరెస్టు చేసిన సంఘటన కార్వేటినగరం అటవీశాఖ కార్యాలయం పరిధిలోని దిగువ గెరిగ దొన సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. అటవీ శాఖ అధికారులు తెలిపిన మేరకు వివరాలు.. కార్వేటినగరం మండల బిల్లుదొన గ్రామానికి చెందిన శ్రీను, వెదురుకుప్పం మండలం దిగువ గెరిగదొన గ్రామానికి చెందిన రమేష్, హేమసాయి ముగ్గురు కలిసి ఉదయం 11 గంటలకు తమ గ్రామం నుంచి పొలాల వైపు వెళుతున్న సమయంలో పాలదొన బండపై కుక్కలు చుక్కల దుప్పిని వేటాడి మాంసాన్ని తినడాన్ని గమనించారు. వారు అక్కడికి చేరుకుని కుక్కలను అక్కడి నుంచి తరమి మిగిలిన కేజీ దుప్పి మాంసాన్ని తీసుకొను ముగ్గురు కలిసి గ్రామానికి వెళుతున్న సమయంలో అటుగా వెళుతున్న అటవీశాఖ సిబ్బందిని చూసి దుప్పి మాంసాన్ని ముళ్ల పొదల్లో వేసి పారిపోవడంతో అనుమానం వచ్చి వారిని వెంటాడి ఒక్కరిని అదుపులోకి తీసుకోగా మరో ఇద్దరు పరారీ అయ్యారు. అటవీశాఖ అదుపులో ఉన్న శ్రీనును విచారించి ముగ్గురిపై కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న రమేష్, హేమసాయిల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. వన్య ప్రాణులను వేటాడితే సెక్షన్ 1972 ప్రకారం అరెస్టు చేయడమే కాకుండా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ జంతువులు జనార్యానికి వచ్చినట్లు తెలిసిన వెంటనే అటవీశాల అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు.

డ్రోన్ నిఘా నీడలో చిత్తూరు జిల్లా

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా మొత్తాన్ని నిరంతరం డ్రోన్ నిఘాలో ఉంచి పర్యవేక్షిస్తున్న సందర్భంగా చిత్తూరు 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో బహిరంగంగా మద్యం తాగుతున్న నాలుగు గుంపులను పోలీసులు డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించారు. తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని, సంబంధిత చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. టౌన్ ఇన్స్పెక్టర్ మహేశ్వర బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం, గుంపులుగా చేరి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం చట్టవిరుద్ధమని, ఇటువంటి చర్యలు ఎవరైనా కొనసాగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

శివ మృతికి సంతాపం తెలిపిన బిజె.అనిల్

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని వెంగంవారిపల్లి పంచాయతీ కేంద్రానికి చెందిన వార్డు మెంబర్ శివ అనారోగ్య కారణాలతో బుధవారం మరణించారు. కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి బి.జె.అనిల్ శివ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని సోదరుడు, ఎంపీటీసీ రాజును కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు.

IN THE COURT OF THE 1ST ADDL., CIVIL JUDGE (JUNIOR DIVISION), CHITTOOR
O.S.NO. 188 OF 2021

Between:
R. Bhanuprakash ...Plaintiff.
And:
R. Rajendra Naidu @ R. Rajendra and others ..Defendants

SUIT SUMMONS TO THE DEFENDANT NO.2 ,4 AND 5

To
1. Smt. Priya, D/O. R. Rajendra Naidu @ Rajendra, **(D2)**
2. R. Harish, S/O. R. Rajendra Naidu @ Rajendra, **(D4)**
3. Smt. Kanaka, D/O. R. Rajendra Naidu @ Rajendra **(D5),**

Defendants No. 2, 4 & 5 are residents of Pillaripenta village, Yadamari Post and Mandal, Chittoor District.

Please take summons that the above suit **O.S.No. 188 of 2021** for partition of the suit property on the file of the above said court, is filed by plaintiff against you and others. The said suit stands posted to **05.01.2026** for your appearance before the above said Hon'ble Court. Please attend before the above said Court on **05.01.2026 at 10-30 a.m.** either in person or through your counsel and to file your objections if any, failing which the matter will be decided exparte.

Sd/-C.SURESH REDDY
Advocate for Plaintiff
Place: Chittoor Date:30.12.2025

మహారాజశ్రీ పీలేరు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్.నెం.22/2024
వాది: శ్రీ తిమ్మసముద్రం చిన్న చెంచురెడ్డి
వర్సెస్
ప్రతివాదులు: శ్రీమతి నెరబైలు సమీరా మరియు వగైరాలు

2 నుండి 4 ప్రతివాదులకు దావా సమను

2) నెరబైలు హయత్ బాషా తండ్రి ఎన్.ఇబ్రహీం సాహెబ్
3) నెరబైలు జాకీర్ తండ్రి ఎన్.ఇబ్రహీం సాహెబ్
4) నెరబైలు మాసా తండ్రి ఎన్.ఇబ్రహీం సాహెబ్
2 నుండి 4ల నివాసము: డి.నెం.10-62, ఇందిరమ్మ కాలనీ, రొంపిచెర్ల గ్రామం,పోస్ట్ & మండలం, చిత్తూరు జిల్లా

పై వాది శాశ్వత నిషేద ఉత్తర్వు కోరి దాఖలు చేసిన పైదావాలో మీ హాజరు నిమిత్తమై 23.01.2026వ తేదికి వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు నేరుగా కాని లేదా న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో 23.01.2026వ తేదిన ఉదయం 10.30 గంII లకు హాజరై మీ వాదనలను తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

“BY ORDER OF COURT”
కె.సుధాకర్‌రెడ్డి, శ్రీ పి.వి.రమణారెడ్డి,
న్యాయవాదులు, పీలేరు

మహారాజశ్రీ పీలేరు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ.నెం.120/2024
ఓ.యస్.నెం.22/2024
పిటిషనర్/వాది: శ్రీ తిమ్మసముద్రం చిన్న చెంచురెడ్డి
వర్సెస్
రెస్పాండెంట్స్/ప్రతివాదులు: శ్రీమతి నెరబైలు సమీరా మరియు వగైరాలు

2 నుండి 4 రెస్పాండెంట్స్‌నకు నోటీసులు

2) నెరబైలు హయత్ బాషా తండ్రి ఎన్.ఇబ్రహీం సాహెబ్
3) నెరబైలు జాకీర్ తండ్రి ఎన్.ఇబ్రహీం సాహెబ్
4) నెరబైలు మాసా తండ్రి ఎన్.ఇబ్రహీం సాహెబ్
2 నుండి 4ల నివాసము: డి.నెం.10-62, ఇందిరమ్మ కాలనీ, రొంపిచెర్ల గ్రామం,పోస్ట్ & మండలం, చిత్తూరు జిల్లా

పై పిటిషనర్ మధ్యంతర ఉత్తర్వు కోరి దాఖలు చేసిన పై పిటిషన్‌లో మీ హాజరు నిమిత్తమై 23.01.2026వ తేదికి వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు నేరుగా కాని లేదా న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో 23.01.2026వ తేదిన ఉదయం 10.30 గంII లకు హాజరై మీ వాదనలను తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

“BY ORDER OF COURT”
కె.సుధాకర్‌రెడ్డి, శ్రీ పి.వి.రమణారెడ్డి,
న్యాయవాదులు, పీలేరు

IN THE COURT OF THE IX ADDL. DISTRICT JUDGE:CHITTOOR
I.A.NO. 147 OF 2025
O.S.NO.101 OF 2015

Between:-
Smt. E.Haritha & another ..Petitioners / Plaintiffs
And:-
S.A.Dhanakoti & 4 others ...Respondents/Defendants

NOTICE TO THE RESPONDENTS 1 & 3

To
1. S.A.Dhanakoti, S/o Late S.Arumugam
3. S.A.Saravana Kumar, S/o Late S.Arumugam
No.s 1 and 3 are, residing at Dr.No.16-56 Ground floor, Church Street, Chittoor Town and District-517 001
Sir,
Please take notice that petitioner has filed the petition under **ORDER 20 RULE 18 OF C.P.C**. for passing of final decree in **OS NO. 101 of 2015**. If you have got any objection you may appear before this Court at **10.30 a.m. on 23-01-2026** either in person or through an advocate and file your objection. If you fail to do so, the matter will be decided exparte.

Sd/-V.RAMANARAYANA REDDY
Advocate for the Petitioner
Chittoor, 01.01.2026

IN IN THE COURT OF THE II ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) OF CHITTOOR
O.E.P.NO. 122 OF 2023
O.S.NO. 695 OF 2021

Between:
B. Ramesh Babu @ B. Ramesh Naidu ... Decree Holder/ Plaintiff
And:-
Smt. G. Syamala & 2 others ... Judgment Debtors/ Defendants

NOTICE TO 3rd JUDGMENT DEBTOR UNDER ORDER 21 RULE 54 OF CPC

To
G. Giressh Naidu @ Giri,
S/o Late G. Rajendra Naidu,
R/at Ramandhapuram (V), Madhavaram (P), Thavanampalle (M), Chittoor-517131
Now R/at New House, Panchalipuram, Sub-Station,(Back side) Sukibava Kalyana Mandapam, Chittoor Town, Mandal and District.Cell No. 7013036217
Sir,
Please take notice that you have failed to satisfy the decree passed against you on 17th day of November, 2022 IN O.S.No. 695 of 2021 in favour of the Decree Holder for Rs.11,28,030/- It is hereby ordered that you, the said property be and you are hereby prohibited and restrained until the further order of the court from transferring or changing the property specified in the schedule hereunder annexed by sale, gift or otherwise and that all persons be and that they are hereby prohibited from receiving the same by purchase, gift or otherwise.
If you have got any objection you may appear before this Court at **10.30 A.M., on 21-01-2026** either in person or through an advocate and file your objection. If you fail todo so, the matter will be decided exparte.

SCHEDULE

Chittoor District-Bangarupalyam Sub District-Thavanampalle Mandalam - Madhavaram Revenue Village accounts- land situated at Ramandhapuram Village -
1. Sy.No.137/5 - Dry - Extent of Ac.2.77 cents situated with in the following boundaries: East: Mango garden of G.Sudhakar Naidu, West: Mango garden of Jayachandra Reddy, North: Bus Road, South: River. In these Mango garden **Values Rs.5,00,000/-**
2. Chittoor District -Bangarupalyam Sub District-Thavanampalle Mandalam Mallakunta Revenue village accounts - land situated at Ramandhapuram Village- 1) Sy.No. 191/1a/2 - Dry- Extent of Ac.0.26 cents 2) Sy.No. 191/1c-Dry- Extent of Ac.1.26 cents Situated with in the following boundaries: East: Mango garden of Subramanyam Naidu ,West: Mango garden of G. Nagaraja Naidu, North: River,South: cart track. In these Mango garden **Values Rs.4,00,000/-**

Sd/-V.RAMANARAYANA REDDY
Advocate for D.Hr
Chittoor, 01.01.2026